


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు 07

ప్రజా ఆరోగ్యంపై

## ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

◈ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలి ◈ అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు ◈ విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు ◈ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని

◈ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో



అకాల వర్షాలకు నష్టపోయి

## పంటలను పరిశీలించిన కలెక్టర్

**సిరికొండ ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలో ఇటీవల ఏర్పడిన అకాల వర్షాలు (చిక్ మాన్ వాగు) వల్ల వాగు పరిసర



ప్రాంతాలలోని ధాన్యం,పప్పు,పచ్చిమిర్చిపంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ఏఏ పంటలు ఎంత మేరకు నష్టపోయాయో తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా సర్వే నిర్వహించారు. పంటలు నష్టపోయినభూములను గుర్తించి సర్వే పూర్తి చేయమని ఆదేశించారు. అనంతరం పిఎసిఎస్ సబ్ సెంటర్ గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్,యూరియా కొరతను గుర్తించి, ఏడిఏ, ఏవో వ్యవసాయ అధికారులను త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, తుకారాం,ఎంపీడీఓ, రవీందర్ వ్యవసాయ శాఖ అధికారులు,మాజీ జడ్పీటీసి అనిల్, ఏఎంసి డైరెక్టర్లు చోవాన్ ప్రకాష్,దుర్వ ఆనంద్ రావు, బొడ్డు దత్తు, రషీద్,రాజు,భారీక్‌రావుతదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని

## సాధించే దిశగా అడుగులు వేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**కాగజ్ నగర్ ,ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో బోడగుట్ట పైన గల ప్రధానమంత్రి జవహర్ నవోదయ విద్యాలయాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులు బ్యాండ్ మేళంతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని విజయం వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ విద్యా సంస్థలలో ప్రవేశం పొందేందుకు విద్యార్థు పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నతమైన మార్కులు సాధించి ప్రవేశం పొందారని, తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని తెలిపారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా సమాజంలో మంచి పౌరుడిగా ఎదగాలని, నేటి పోటీ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ తో పోటీపడాలని, సాంకేతిక రంగం వైపు అడుగులు వేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నవోదయ పాఠశాలలలో ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద అన్ని మౌలిక వసతులు కల్పించిందని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




వైద్య, విద్య రంగాల బలోపేతంపై

## ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




**సిర్పూర్ – టి ,సూర్య మేజర్ న్యూస్ గస్టు :**

వైద్య ,విద్య రంగాల బలోపేతం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని సిర్పూర్ – టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు,విద్యా బోధన తీరు,మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారంతో మెనూను అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

మహిళలకు స్వయం ఉపాధి

## శిక్షణలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




2లో

## ఈవ్ టీజింగ్ కేసులతో భవిష్యత్తు నాశనం

**నస్పూర్, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్:**

ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడి, కేసు నమోదు అయితే, భవిష్యత్తు మొత్తం నాశనం అవుతుందని ఎస్సై ఉపేందర్ రావు అన్నారు.ఆర్కే 5 బంగ్లా ఏరియాలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ( మిగితా..2లో )




## ప్రభుత్వ ఆదేశానుసారం

ముఖ గుర్తింపు ద్వారా పించన్ల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ గస్టు :**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు నూతన మొబైల్స్, 143 మంత్ర ఎల్ 1 డివైస్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పింఛన్లు పంపిణీ చేయు తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు మొబైల్స్, అనుబంధ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, డి.పి.ఎం. అన్నాజీ, ఎ.పి.ఎం. రాజ్ కుమార్, తెలంగాణ ఆన్ లైన్ జిల్లా సమన్వయకర్తలు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
బుధవారం 27 ఆగస్టు 2025

ప్రజా ఆరోగ్యంపై

# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలి - అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు- విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు - విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్‌తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ. ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య, విద్య రంగాల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

మొదటి పేజీ తరువాయి...

పాఠశాలలో నిర్వహిస్తున్న ఖాన్ అకాడమీ తరగతులను ప్రత్యేకంగా పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం లాన్ వెల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి



పాఠశాలలోని సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల లభ్యత అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు గుణాత్మక విద్యను బోధించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ కేసులతో భవిష్యత్తు నాశనం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ రావు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చట్టబద్ధమైన నేరం అని, కేసు నమోదు అవుతే భవిష్యత్తు నాశనం అవుతుందని దీనికి కఠినమైన శిక్షలు ఉంటాయని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు గౌరవించుకొని విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అలాగే గంజాయి మహమ్మారిని కూడ, మీ జీవితాల్లోకి రాకుండా చూడాలని, గంజాయి సేవించి మీ జీవితాలు పాడు చేసుకోవద్దు అని అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడ్డా, గంజాయి సరఫరా చేయడం, సేవించడం వంటివి చేసిన, చూసిన పోలీసులకు, సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం,టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు, నస్పూర్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి సిఐ, ఎస్ఐలకు

## బౌద్ధ సంఘం ఘన సన్మానం

**వాంకిడి ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల పోలీస్ అధికారులను భారతీయ బౌద్ధ మహాసభ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.మండల సిఐ సత్యనారాయణ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను ఓర్పుతో విని, కేసులను న్యాయపూర్వకంగా పరిష్కరించడం ద్వారా సమాజంలో విశ్వాసాన్ని పెంపొందించారని బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ పేర్కొన్నారు. ఆయన ప్రజలతో మమేకమై పనిచేసే తీరు ఆదర్శంగా నిలుస్తోందని, అందుకే సంఘం తరఫున సన్మానం చేపట్టామని అన్నారు.అదేవిధంగా వాంకిడి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం మహేందర్‌ను బౌద్ధ సంఘం నాయకులు స్వాగతించి, ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన తన సేవల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ముఖ్యంగా గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ – "ప్రజల సహకారమే మాకు ప్రధాన బలం.మీ సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తాము. న్యాయం అందించే క్రమంలో ఎలాంటి వర్గపరమైన తేడాలు ఉండవు" అని హామీ ఇచ్చారు.కొత్త ఎస్ఐ దుర్గం మహేందర్ మాట్లాడుతూ – "వాంకిడి ప్రజలకు సేవ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ప్రత్యేకించి గిరిజనులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బౌద్ధ గురూ బంతే భరద్వాజ్, మండల బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం నాయకులు ప్రశాంత్ జాడే, అన్నారావు ముంజం తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

**జన్నారం, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో గల గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ను మంగళవారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, పొనకల్ కార్యదర్శి రేగుండి రాహుల్ లు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్యం పై దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కలుషితమైన నీరును విద్యార్థులు తాగకుండా మినరల్ వాటర్ ను అలవాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.మధ్యాహ్నం సమయంలో విద్యార్థులతో కలిసి ఎంపీడీవో ఉమర్ షరీఫ్, కార్యదర్శి రాహుల్ లు భోజనం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వార్డెన్ రాథోడ్ గణేష్ ను ఆదేశించారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## పోలీసుల చేయూత

**- బోథ్ సీఐ వెంకటేశ్వర్ రావు**

**బోథ్: ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సీఐ వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు పేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పిల్లలు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. గురుకుల, నవోదయ సీట్లను సాధించి తల్లిదండ్రులు, గురువులు గర్వపడే స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశం అయ్యారు. వారికి పలు సూచనలను తెలిపారు. ముఖ్యంగా పాఠశాలకు వచ్చిపోతున్న సమయాల్లో ఏ సమస్య ఉన్న తమకు తెలియజేయాలని,సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. ఏలాంటి సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు. అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాలలో ఐఐఐటీ లో సీటు సాధించిన వారికి మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున రూ.2000 నగదు బహుమతిని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం బైరి సతీష్ కుమార్, నవ్యశ్రీ, బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగారాం ,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలను పంపిణి చేసిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రం లోని టీటీడీసీలో గణపతి ఉత్సవాల నేపథ్యంలో పర్యావరణ హితం కోసం మంగళవారం బంకమట్టి గణపతి విగ్రహాల పంపిణీ



కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కేంద్రం కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయంతో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2000 గ్రూపులకు 1000 మెప్మా ఆర్.పిలకూ బంకమట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.పర్యావరణాన్ని రక్షించేందుకు, నదులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే హానిని నివారించేందుకు దోహదపడుతుందని ఆన్నారు.పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పీడీ, రవీందర్ , పీడీ, మెప్మా, డీపీఓస్, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, సంక్షేమ సిబ్బంది, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

### బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై
## సమీక్ష సమావేశం

**శ్రీరాంపూర్ ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రాత్రి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూదన్ 30 ఆగస్టు 2025 రోజున నిర్వహించే 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్నికి సంబంధించిన అంశములపై, శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే వేడుకలలో ఒకటైన 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని అన్ని విభాగాల వారు వారికి కేటాయించిన పనులను త్వరగా పూర్తి చేయాలని, వేడుకలలో సింగరేణి స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపించాలని, దీనిని ఒక బాధ్యతగా చేయాలని సూచించారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు సరైన సమయంలో వినియోగదారులకు చేరాలని, వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించడానికి ముందస్తు ప్రణాళికలతో వెళ్లాలని, ఉత్పత్తి వ్యయాలు తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఏజెంట్లు కే. రాజేందర్, శ్రీధర్, రవికుమార్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, డీజిఎం లు ఆనంద్ కుమార్, రవీందర్, హరి నారాయణ, మల్లయ్య, ఇన్చార్జి క్వాలిటీ, కె. వెంకటేశ్వర్ రెడ్డి, పర్చేస్ అధికారి చంద్రశేఖర్, సి హెచ్ పి ఎస్ ఈ చంద్రలింగం, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ప్రాజెక్టు ఇంజనీర్లు రామకృష్ణా రావు, నాగరాజు వివిధ గనుల మేనేజర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్ నగర్ ,టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలను ప్రజలందరూ కలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జన స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,రెవెన్యూ, పోలీస్, మున్సిపల్,విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ప్రదేశం వద్ద మట్టి



చదును చేయాలని, అవసరమైన చోట గుంతలను పూడ్చివేయాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అవసరం మేరకు జనరేటర్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశం వద్ద క్రేన్ ల ద్వారా నిమజ్జనం చేయాలని, భక్తులకు, వినాయక విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ తహసిల్దార్ మధుకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, పురపాలక సంఘం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మెరుగైన వసతులు ఉండాలి

**జైపూర్ ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు ఉండాలని జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల




కేంద్రంలోని గురుకుల పాఠశాల తో పాటు కేజీబీవీని ఎంపిఓ శ్రీపతి బాపూరావుతో కలిసి ఆయన సందర్శించినట్లుగా తెలిపారు.భోజనశాలను, పంపు కోళాయిలను, తనిఖీ చేశామన్నారు.పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆహారం వండే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, కేజీబీవీ ఎస్ఓ ఫణిబాల, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్పీ ఎఫ్ ఎస్సై కి ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి

**బెల్లంపల్లి, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) ఔట్ పోస్ట్ లోఎస్సై గా పని చేసిన ఎం. వెంకట్రావు స్పెషల్ ఇంటలిజెన్స్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ గా పదోన్నతి పొందారు. ఈ మేరకు బెల్లంపల్లి ఆర్పీ ఎఫ్ కార్యాలయంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వెంకట్రావు మాట్లాడారు. 1998 పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన తాను ఆంధ్రా,తెలంగాణ ప్రాంతాల్లో హెడ్ కానిస్టేబుల్,ఏఎస్సైగా పనిచేసినట్లు తెలిపారు. 136 రోజుల పాటు బెల్లంపల్లిలో ఆర్పీ ఎఫ్ ఎస్సైగా పని చేసిన తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి తమ సిబ్బంది, జీఆర్పీ సిబ్బంది ఎంతో సహకరించారని పేర్కొన్నారు. వీరి సహకారం, బెల్లంపల్లి తో ఉన్న అనుబంధం ఎన్నటికీ మరువలేనన్నారు. గుంతకల్ కు అడహక్ స్పెషల్ ఇంటెలిజెన్సీ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి, బదిలీ పై వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్పీఎఫ్ ఏ ఎస్సై మోహన్ రాథోడ్,జీ ఆర్పీ సిబ్బంది రషీద్, వైద్య విభాగం సిబ్బంది శాలువా పూలమాలలతో సన్మానించి వీడ్కోలు పలికారు.




### సిరికొండ కేజీబీవీ పాఠశాలను
## సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సిరికొండ, ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండలోని కస్తూరి బాలికల ప్రభుత్వ పాఠశాల (కేజీబీవీ) ను మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందో లేదో అని అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూను ప్రకారం అందుతున్నట్లు గమనించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరగాలని, ఇంటర్ అడ్మిషన్లలో సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే యూనిఫారమ్,ల్యాబ్ మెటీరియల్స్,ఐఎఫ్‌పి పై సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది డైలీ ఎఫ్ ఆర్ ఎస్ హాజరును



పరిశీలించారు. ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కోసం సలహాలను ఇచ్చారు. పాఠశాలలోని సిక్ రూమ్, డార్మిటరీస్, టాబ్లెట్లు తదితర వసతుల పరిస్థితులను ఏఎన్ఎం ద్వారా తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రతినిధులు నీరు, కోతులు, అడవి పందులు, పాముల సమస్యలతో ఎదురయ్యే ఇబ్బందులను కలెక్టర్‌కు వివరించారు. అలాగే పాఠశాల రోడ్డు సమస్యను కూడా దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తుకారం, ఎంపీడీవో, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, డిఏఓ శ్రీధర్ స్వామి, ఏఈ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ

### ... జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్ :**


ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్ల పంపిణీ పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలసి బ్రాంచ్ పోస్టల్ ఆఫీసర్స్ (బిపిఎం) లకు మొబైల్స్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మరింత పారదర్శకంగా చేపట్టేందుకు మొబైల్స్ అందజేసిందని తెలిపారు.మొబైల్ లో ప్రత్యేకంగా యాప్ ఉంటుందని పెన్షన్ దారులకు సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుందన్నారు.ప్రతినెల పెన్షన్ దారులకు ఐరిస్,వేలిముద్ర ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ దత్తారావు,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



### పంట నష్ట పోయిన రైతులను
## ప్రభుత్వం ఆదుకోవాలి

**కడెం,ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చాలని మరియు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని కడం మండల్ బీజేపీ అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కడం మండల్ తహసీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో మండల్ నాయకులు, మోహన్ నాయక్, రాపర్తి శ్రీను, శ్రీరామ్, తిరుమలయ్య, ములికి కృష్ణ, మాదాసు నర్సయ్య, సకినాల ప్రవీణ్, రమేష్, వెంకటేష్ శ్రావణ్, రాజన్న, ధర్మాజీ



రమేష్, మల్లేష్, అచ్చె రాజన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనాలలో వైద్యం అందక దూడ మృతి

**బోథ్,ఆగస్టు 26. సూర్య మేజర్ న్యూస్:**



సోనాలలో రెగ్యులర్ పశు వైద్యులు లేక లేకపోవడంతో తరచుగా పశువులు వ్యాధులకు గురై మరికొన్ని సందర్భాల్లో ప్రసవ సమయాల్లో మృత్యువాత పడుతున్నాయని సోనాల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంగళవారం సోనాలకు చెందిన యోగేశ్వర్ అనే రైతుకు చెందిన గేదె ప్రసవానికి రావడంతో పశు వైద్యశాలకు వెళ్లగా అక్కడ వైద్యుడు లేకపోవడంతో అసిస్టెంట్ కు సరైన అవగాహన లేకపోవడంతో ఏమి చేయాలో అర్థం కాలేదు. దీంతో గేదె చనిపోయిన దుడ్డేకు జన్మనిచ్చింది. డాక్టర్ లేకపోవడంతోనే తమ దుడ్డే మృత్యువాత పడిందని బాధిత రైతు వాపోయాడు. ఇప్పటికైనా రెగ్యులర్ వెటర్నరీ వైద్యుడు ఉండాలని రైతులు కోరుతున్నారు.

### వర్షం నష్టం అంచనాలు

## సిద్ధం చేయండి

### - జిల్లా కలెక్టర్ ఆదేశం

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 లోపు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను

## త్వరగా పూర్తి చేయాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చడం కోసం ఇందిరమ్మ ఇళ్లను నియోజకవర్గానికి 3600 చొప్పున కేటాయించబడిందని, నిర్మాణంలోజాప్యం ఎందుకు జరుగుతుందో తెలపాలని ఖానాపూర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఐ గోవింద్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కోసం దశ దిశను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు,ఎమ్మార్వో సుజాత,ఎంఈఓ సంధ్యారాణి , మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ గృహ నిర్మాణ శాఖ అధికారి తో పాటు మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎల్ 1, ఎల్2 ఎల్3 లుగా విశదీకరించి ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందని, దీనికోసం ప్రత్యేకంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక అనంతరం మార్కోట్లిచ్చి ఇళ్ల నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారితో పాటు ఎంపీడీవో ఎంఆర్ఓలు,పట్టణ స్థాయిలో అయితే మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగిందన్నారు.అయినా నిర్మాణాల్లో జాప్యం ఎందుకు జరుగుతుంది, ఇసుకన ఇటికన, సిమెంట్, కంకర లేదా మేస్త్రీల వాళ్ళన ఎలాంటి ఇబ్బందులు తలెత్తి పనులు జరగడం లేదు అని, సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శి, మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకొని నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఈ సమస్యల్ని సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారి గోవింద్ తెలిపారు . నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న మండల స్థాయి అధికారులకు తెలిపినట్లైతే వాళ్లు పర్యవేక్షించి లబ్ధిదారుల వెతలను తెలుసుకొని తమకు నివేదిస్తారని, గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలతో పాటు కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా ప్రభుత్వం తలపెట్టిన పేదింటి సొంత ఇంటి కళను సాకారం చేయాలని ఆదేశించారు. అనంతరం భారీ వర్షాల వలన ఏర్పడిన నష్టాన్ని అంచనా వేయాలని అన్నారు. వర్షాల వలన ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని అన్నారు.

### బెల్లంపల్లిలో ఉచిత మట్టి గణపతులు

## పంపిణీ చేసిన సబ్ కలెక్టర్

### - పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మట్టి గణపతులని పూజించండి - బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

**బెల్లంపల్లి, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్:**

పర్యావరణాన్ని కాపాడేందుకు జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది. మంగళవారం బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్ ముఖ్యతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావుతో కలిసి మట్టీ వినాయక ప్రతిమలను ఉచితంగా ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మట్టి వినాయకులను పూజించడంతో ఎలాంటి నష్టం లేదన్నారు. జనహిత సేవాసంస్థ ముందుకు వచ్చి ఇంత పెద్ద సంఖ్యలో మట్టి గణపతి ప్రతీమలు 801 తయారు చేయించి పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ సంధర్బంగా జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ ను, సభ్యులను సబ్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ శంకర్ రాథోడ్, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, జనహిత సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరుకాపు సత్రానికి రాజ్యసభ సభ్యులు

## వద్దిరాజు పది లక్షల విరాళం

**ముధోల్,ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా బాసర జ్ఞానప్రదాయని క్షేత్రంలో అఖిల భారత మున్నూరుకాపు



నిత్యాన్నదాన సత్రం కొరకు మంగళవారం ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన నివాసంలో మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి హైదరాబాద్ బంజారాహిల్స్‌కు వచ్చిన ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ , కార్యవర్గ సభ్యులు కుల పెద్దల సమక్షంలో అధ్యక్షులు రోళ్ళ రమేశ్ కు 10 పది లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందచేసినారు. చెక్కును అందచేసిన ఎంపీకి బాసర జ్ఞాన సరస్వతి మాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని సంఘం సభ్యులు కోరుకుంటూ ఎంపీ కి ధన్యవాదములు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో పాటు మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ కూడా ఉన్నారు. కుల పెద్దలు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పిప్పేర కృష్ణ, డా ,కిరణ్ కొమ్రేవాడ్ , తాలూకా సంఘం కార్యవర్గ సభ్యులు చిమ్మన్ పోశెట్టి, తోట రాము ,లోకేశ్వరం, కుబీర్, బాసర మండలాల మున్నూరుకాపు సంఘాల అధ్యక్షులు మంద లింగన్న,సిద్ధంవార్ వివేకా ఆనంద్,కోర్వ శ్యామ్,కుబీర్ మాజీ వ్యవసాయ బాధ కమిటీ ఛైర్మెన్ ఎన్నెల అనీల్‌తో పాటు కుల పెద్దలు ఉన్నారు.



### మానవాత్వం చాటుకున్న

## మండల వాసులు

### - దాతల ఆర్థిక సహకారం అభినందనీయం
### - సీఐ కుమారస్వామి,ఎస్సై అనిల్ కుమార్
### - 50,000 రూపాయల
### - ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేత

**పెంచికల్ పేట్,ఆగస్టు26,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థి కొడప నవదీప్ పాముకాటుతో గురువారం మృతి చెందాడు. నిరుపేద విద్యార్థి కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి చేయూతనివ్వాలని గ్రామ యువకులు సోషల్ మీడియా ద్వారా కోరగా 128 మంది దాతల సహకారంతో రూ.50,000 వేలు ఆ కుటుంబానికి చేయూతనందించి దాతలు దాతృత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం దాతల సహకారంతో అందిన 50,000వేల రూపాయలను మృతుడు విద్యార్థి నవదీప్ తల్లి కొడప సులోచన పేరున ఎల్కపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ కాగజ్నగర్ రూరల్ సీఐ కుమారస్వామి ఎస్సై అనిల్ కుమార్ గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పెద్దమొత్తం 50,000 ఆర్థిక సహకారం అందించి ఆ కుటుంబానికి మేమున్నామని ధైర్యం నింపిన దాతలకు అభినందనలు తెలియజేశారు.అనంతరం నవదీప్ తల్లిదండ్రులు సహకారం అందించిన ప్రతీ దాతకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దుర్గం రాజన్న,కొడప భుజంగరావు గ్రామ పెద్దలు ఖలీల్ బేగ్,యువకులు రాజాగౌడ్, సాయికుమార్ గౌడ్ ,తిరుమల గౌడ్, రాచకొండ మహేష్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



### వికలాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీని

## నిలబెట్టుకోవాలి

**బోథ్,ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల సమయంలో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వికలాంగులు కోరుతున్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచెల్మ ప్రవీణ్ ఆధ్వర్యంలో. వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 6000 రూపాయల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికి కేసీఆర్ ఇస్తున్న 4000 రూపాయలు పెన్షన్ మాత్రమే తీసుకుంటున్నామని అన్నారు.ఇప్పటికైనా వికలాంగులకు ఎలక్షన్ సమయంలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల నిరాహార దీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. భారత వికలాంగుల సమితి అధ్యక్షుడు జక్కుల నారాయణ. కైపెల్లి శంకర్.చిత్రు బిఆర్ఎస్ యువ నాయకుడు రవి మరియు వికలాంగులు పాల్గొన్నారు.



## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### - ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా

**ఉట్నూర్,ఆగస్టు26, సూర్య మేజర్ న్యూస్ :**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ ఖుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు.మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పిటిజి గిరిజన ఆశ్రమ జూనియర్ కళాశాల



బాలురు(గురుకులం) ను పిఓ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం,భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఏమన్నా సమస్య ఉన్నదో లేదో అని ప్రశ్నించగా విద్యార్థులు ప్రశ్నకు బదులుగా తెలుగు టెక్స్ట్ బుక్స్ లు రాలేదని అనగా త్వరలోనే అందే విధంగా పంపిస్తామని తెలిపారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వర్లు కు తన పిరియడ్ సమయానికి ప్రిన్సిపల్ రూమ్ లో ఉన్నందున సోకాజు నోటీసు జారీ చేశారు, అలాగే ప్రిన్సిపల్ రూంలో స్కూల్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ఉండాలని ప్రిన్సిపల్, వార్డెన్‌లను ఆదేశించారు,ఈ సందర్బంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు వార్డెన్, ప్రిన్సిపల్కు, కామటీ,వర్కర్లకు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్ :**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టి.ఎన్.జి.ఓ.హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన బంకమట్టి వినాయకుడిని అందించి మట్టి వినాయకుని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వివిధ రసాయనాలు, రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గడియారం శ్రీహరి, గుండేటి యోగేశ్వర్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు అవగాహన కల్పించిన అధికారులు

**జన్నారం, ఆగస్ట్ 26, సూర్య మేజర్ న్యూస్**

కవ్వాల్ టైగర్ జోన్‌లోని పాలగోరి లో ఎలాంటి అనుమతులు లేకుండా ఆదివాసీలు గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకోవడం నేరం అవుతుందని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తిలు అన్నారు. మంగళవారం ఎఫ్డిఓ రామ్మోహన్ తోపాటు సిఐ రమణమూర్తి, దండ పెల్లి ఎస్సై రైసోద్దీన్, ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ శ్రీధర చారి,




అటవీ సిబ్బంది ఆ ప్రాంతాన్ని సందర్శించారు. కొద్దిసేపు నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్న ఆదివాసీలతో ఇష్ట గోస్టిగా మాట్లాడారు. ఏ సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకుంటే మంచిదని, రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమంగా గుడారాలు వేసుకోవడం సమంజసం కాదని, వెంటనే ఖాళీ చేయాలని చెప్పారు. ఓ దిక్కు సరేనన్న ఆదివాసీలు, మరో దిక్కు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లే ప్రసక్తి లేదని చెప్తున్నట్లు తెలిసింది. శుక్రవారం వరకు ఖాళీ చేయాలని లేకుంటే చర్యలు తీసుకోవలసి వస్తుందని పైన పేర్కొన్న అధికారులు చెప్పి వెళ్ళిపోయారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు

### - జిల్లా వ్యాప్తంగా 600 మంది సిబ్బందితో ప్రత్యేక కార్యచరణ - 400 సీసీ కెమెరాలతో నిఘా - జిల్లావ్యాప్తంగా 1200 పైచిలుకు గణపతి విగ్రహాల ప్రతిష్టాపన - గణపతి మండప కమిటీ సభ్యులు పోలీసులు సూచించిన సూచనలు పాటించాలి - ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

నేటి నుండి 11 రోజులపాటు నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తును జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముందుగా జిల్లా ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాలకు మరియు వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కలిసిమెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి పోలీసు అధికారులకు దిశా నిర్దేశం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ, గణపతి మండప సభ్యులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పోలీసుల ద్వారా తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 600 మంది పోలీసు సిబ్బందితో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధానమైన పట్టణాలలో క్లస్టర్లు మరియు సెక్టార్లుగా విభజించి బందోబస్తు పర్యవేక్షించిన ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో 11 సెక్టార్లుగా విభజించి బందోబస్తును రూపొందించినట్లు తెలిపారు. ఈ 11 సెక్టార్లలో ఉన్న ప్రాంతాలలోని గణపతి మండపాలను సిబ్బంది రెండు గ్రూపులుగా మూడు షిఫ్టుల్లో గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి సెక్టార్ కి రిజర్వ్ మరియు ఎస్ఐ స్థాయి అధికారిని పర్యవేక్షించడానికి నియమించడం జరిగిందని తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్ కి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించి బందోబస్తును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గణపతి మండపాన్ని జియో ట్యాగ్ చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లా లో ఉన్నటువంటి నిమజ్జనం ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి మొదటి రోజు నుండే బందోబస్తు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా పలు సమస్యాత్మక ప్రాంతాలలో శాశ్వతంగా 11 రోజులపాటు పికెట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గణపతి మండపాల వద్ద మండప నిర్వాహకులు పోలీసు సూచించినటువంటి సూచనలను పాటించాలని తెలిపారు. సాయంత్రం ఐదు నుండి 12 గంటల వరకు రిజర్వ్ బృందంతో చే ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గణపతి నిమజ్జనం ప్రదేశాలైనటువంటి చాందా మరియు పెనుగంగా ప్రదేశాలలో మహిళా సిబ్బందిని కేటాయించి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై మరియు వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం పై

### కాంగ్రెస్ మండల నేతల విమర్శలు

### - యూరియా పంపిణీపై కేంద్ర నిర్లక్ష్యం

**సిరికొండ, ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యూరియా రాష్ట్ర వాటాను ఇవ్వకుండా, యుద్ధ పరిస్థితులను చూపిస్తూ తెలంగాణ పంటలను ఎండేటట్టు చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నేతలు నల్ల ధనం (డబ్బులు) ద్వారా పేద ప్రజల ఖాతాల్లో జమ చేస్తారని చెప్పినప్పటికీ, వేసవి ఉపాధి పథకానికి సంబంధించిన డబ్బులు ఇప్పటివరకు అందలేదని తెలిపారు. కేంద్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అడ్డుకుంటోందని, అలాగే 6 గ్యారంటీ పథకాలు కూడా నిలిపివేయబడ్డాయని మండల నేతలు పేర్కొన్నారు. రేషన్, గ్యాస్, విద్యుత్ బిల్లుప్రజలకు సరిపడే రేషన్, 500 గ్యాస్ సిలిండర్లు, కొత్త రేషన్ కార్డులు మరియు విద్యుత్ బిల్లుల మినహాయింపులు అందకపోవడం వంటి సమస్యలను కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా ప్రజా ప్రభుత్వ పథకాలుమండల కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ప్రజా పాలనా పథకాలను కొనసాగించనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమామ్, మాజి జడ్పీటీసీ కుమరం చంద్ర కళ, రఘురాం, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్, మాధవ్ పటేల్, కంచం లక్ష్మన్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, రషీద్, భారీక్ రావు, రాదేశ్యం, కిషన్, జింక మల్లేష్, చోట జైనూల్, శాపి తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణనాథున్ని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

## - ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ విజ్ఞప్తి



**మందమర్రి, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్.**

గణేష్ చతుర్థిని పురస్కరించుకుని సింగరేణి ఉద్యోగులు, పట్టణ భక్తులు ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పూలు పత్రిలతో భక్తి శ్రద్ధలతో నిత్య పూజలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ఆదేశానుసారం మంగళవారం ఏరియాలో స్థానిక సిఈఆర్ క్లబ్ లో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు, పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గించి, ప్రకృతి ప్రేమికులుగా మట్టి గణపతిని పూజిద్దామని కోరారు. పర్యావరణహిత గనులకు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని తెలిపారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం అవి కరగడానికి నెలల తరబడి సమయం పట్టడమే కాకుండా చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటియుసి మందమర్రి ఇన్చార్జి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బానయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం విద్యార్థి ప్రాణాన్ని బలిగొంది

### - తిర్యాణి మండలంలో ఆరో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి మృతి - గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగర్ సస్పెన్షన్ - ఏఎన్ఎం సువార్తను తొలగింపు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్.**

గిరిజన పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం విద్యార్థి నిండు ప్రాణాన్ని బలిగొంది. తిర్యాణి మండలంలోని ఆరో తరగతి విద్యనభ్యసిస్తున్న ఆత్రం అనురాగ్ డెంగు జ్వరంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని పంగిడి మాదర ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న అనురాగ్ ఈనెల 15వ తేదీన తీవ్ర జ్వరం వచ్చింది. దీంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అనురాగ్‌కు 15,16,17,18 నాలుగు రోజులు చికిత్సను అందించారు. పరిస్థితి విషమించడంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 19 తేదీన మంచిర్యాల ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అక్కడి వైద్యులు బాలుడికి డెంగ్యూ వచ్చి రక్త కణాల సంఖ్య తగ్గిపోయిందని, కాలేయం తన పని సక్రమంగా నిర్వహించలేకపోతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్.బి ఎస్. కె డాక్టర్ కౌటిల్య బాలుని పరిస్థితి విషమంగా ఉందని వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. దీంతో ఈనెల 20వ తేదీన మళ్లీ మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో చికిత్స అందించి డాక్టర్ కౌటిల్య సూచన మేరకు ఈనెల 21వ తేదీన బాలుని తల్లిదండ్రులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అనురాగ్ పరిస్థితి విషమించి నిన్న రాత్రి మృతి చెందాడు.

### మాకు సమాచారం అందించలేదు : డిడిఓ రమాదేవి

పంగిడి మధరలో ఆరో తరగతి చదువుతున్న అనురాగ్ ఈనెల 17 నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఇంత పెద్ద తతంగం జరిగిన ఎలాంటి సమాచారం తమకు అందలేదని డిడిఓ రమాదేవి తెలిపారు. హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడింది. ఒకవేళ తమకు సమాచారం అంది ఉంటే బాలునికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడి ఉండే వాళ్ళమని పేరుకొంది విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయులు సాగర్ ను సస్పెండ్ చేస్తూ ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న సువార్తను తొలగించినట్లు పి ఓ ద్వారా ఉత్తర్వులు జారీ అయినట్లు ఆమె తెలిపారు. విద్యార్థి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రేబ్బన సర్కిల్ సిఐ, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ మధ్య సంఘటన జరిగిన ఆశ్రమ పాఠశాలను ఆసిఫాబాద్ ఆర్డిఓ లోకేష్ సందర్శించి వివరాలను సేకరించారు. అనంతరం మృతి చెందిన విద్యార్థిని ఇంటిని చేరుకొని తల్లిదండ్రులను పరామర్శించారు. వీరి వెంట ఏ టి డి ఓ చిరంజీవి పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఆంగ్లంలో పట్టు సాధించాలి

### - ప్రొఫేసర్ డాక్టర్ శ్రీనివాస్

**వాంకిడి ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్**

డిగ్రీ విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించాలని వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫేసర్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. డిగ్రీ దశలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలపైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. ఉద్యోగస్తులు, విద్యావేత్తల సూచనలతో మంచి నిర్ణయాలు తీసుకోవాలని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. టెక్నాలజీ పెరుగుతున్నందున దానికి అనుగుణంగా తమని తాము మార్చుకోవాలని, తెలుగు మీడియం నుంచి వచ్చిన వారు ఆంగ్లంపై పట్టు సాధిస్తేనే పైచదువులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం.కనకయ్య, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

### పర్యావరణ కాలుష్య నివారణ కు

# మట్టి గణపతులను పూజించాలి

### జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు

**పెంచికల్పేట్,ఆగస్టు26,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ఎ మండలంలోని మంగళవారం ఏకో క్లబ్ భాగంగా జడ్పీహెచ్ఎస్ పెంచికపేట పాఠశాలలో విద్యార్థులచే గణపతి ప్రతిమలను మట్టితో తయారు చేయించి విద్యార్థులకు కాలుష్యం ఏర్పడకుండా అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆప్ పారిస్ మరియు ఇతర కెమికల్స్ వాడిన నిమజ్జనం రోజున నీరు కాలుష్యం అవకుండా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింద అని ఉపాధ్యాయ లు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఎకో క్లబ్ ఇన్చార్జి భారతి మరియు బడే సాహెబ్ గంగా భవాని లక్ష్మీ అబ్తాబ్ భాగ్యశ్రీ లక్ష్మీ ఉజ్వల ధనరాజ్ ఆత్మరామ్ మొదల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యూనియన్ ఎన్నికల్లో గెలిపించండి

**కాసిపేట, ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో ఈ నెల 29న జరిగే యూనియన్ ఎన్నికలలో పులి గుర్తుకు ఓటు వేసి పుస్కూరి విక్రమ్ రావును అధ్యక్షుడిగా గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ తరుపున పుస్కూరి విక్రమ్ రావు ని అభ్యర్థిగా నిలబెట్టినట్లు తెలిపారు. విక్రమ్ రావు ను ఎన్నికల్లో గెలిపిస్తే కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కంపెనీ ప్రస్తుతం ఆదాని చేతుల్లోకి వెళ్లిందని వారితో మాట్లాడాలంటే మేము గాని లేకుంటే మంత్రి వివేక్, ఎంపీ వంశీ గాని వారితో మాట్లాడి కార్మికుల సమస్యలు తీరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో అభ్యర్తి పుస్కూరి విక్రమ్ రావు, మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, బండి సదానందం,రౌతు సత్తయ్య, తిరుపతి రెడ్డి,అట్టెపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### - బిజేపి నాయకుడు గోవిందరావు

**వాంకిడి ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇల్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజేపి పార్టీ సీనియర్ నాయకుడు గోవిందరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోనగిరి సతీష్ అన్నారు. ఇందిరమ్మ ఇల్ల మంజూరులో అవకతవకలు జరిగాయంటూ మండల కేంద్రంలో బీజేవైయం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకోగా ఆయనకు మద్దతు తెలుపుతూ వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఆర్థికంగా స్థిరపడిన, భూస్వాములకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేయించారని ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు చీదర్ల నరేష్, బీజేవైయం మండల అధ్యక్షుడు మండోకార్ వికాస్, నాయకులు పైశెట్టి వేణు. దుర్గం అక్షయ్, గణేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని బస్టాండ్ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం ఎస్సై తన బృందం తో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 11మందిని నిందితుల పేర్లు షారూక్,అజీమ్, తాండ్ర ప్రదీప్ గౌడ్, షేక్ రియాజ్, షేక్ ఆర్బాజ్ , షేక్ ఆర్షద్ , అహ్మద్ జమీర్, సద్దాం, సైమాన్, గోయికారి రాజు, తౌటం రమేష్ లను అదుపులోకి తీసుకున్నారు. వారినుండి 4080 రూపాయల నగదుతో పాటు 3 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

### పంచాయతీ కార్యదర్శులతో

## మండల స్థాయి సమావేశం

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ అంశాలపై పంచాయతీ కార్యదర్శుల కు, ఇండ్లు నిర్మించే మేస్త్రీలకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు, పీఎం ఆవాస్ యోజన, శానిటేషన్, హెల్త్ క్యాంప్ లు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇసుక, మొరం ఇబ్బందులు, వర్షాల కారణంగా నష్టపోయిన ఇండ్లు, ప్రభుత్వ ఆస్తుల వివరాలు, ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ అంశాలపై ఈ సమావేశంలో చర్చించినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో ఇస్లావత్ గోవింద్ నాయక్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు, తహసిల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, నిర్మల్ జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్, హౌసింగ్ ఏఈ ఖయ్యూం, మండల విద్యాధికారి సంధ్య తదితరులు ఉన్నారు.

## గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

### - సి ఐ సంతోష్ కుమార్

**కౌటాల 26 ఆగస్ట్ సూర్య మేజర్ న్యూస్**

మండలంలో గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలను ప్రజలందరూ కలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సి ఐ సంతోష్ కుమార్ మంగళవారం విలేకర్ల సమావేశం లో అన్నారు.నిషేధిత గడువు లోగా డీజే చప్పుళ్ళు,సౌండ్ బాక్షులు ,తక్కువ సౌండ్‌తో వినియోగించు కావాలన్నారు, భక్తులకు, వినాయక విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ విజయ్,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ బానోత్ శ్యాంక బాయి కు ఘన స్వాగతం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ శంకర్ నాయక్ తండా కి చెందిన బానోత్. మోహన్ కు ముగ్గురు పిల్లలు ఇద్దరు మగ పిల్లలు ఒక్క ఆడ పిల్ల అయితే ఇటీవల జరిగిన జూన్ 2024 ఆర్మీ రిక్రూమెంట్లో బానోత్.శ్యాంక అన్ని పరీక్షలు క్వాలిఫై అయ్యి పంజాబ్ లో ఆరు నెలల ట్రైనింగ్ ను పూర్తిచేసుకుని వచ్చిన బానోత్.శ్యాంక కు ఘన స్వాగతం పలికిన శంకర్ నాయక్ తండా గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో జాదవ్ విజేష్ మాట్లాడుతు బానోత్.శ్యాంక కు చూసి గ్రామ యువత యువకులు కూడా బానోత్.శ్యాంక కు ఆదర్శంగా తీసుకొని అందరూ మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయక్ రాథోడ్. గోవింద్ నాయక్ కారోబారి. జాదవ్ అంబాజీ మాజీ ఎంపీటీసీ జాదవ్ మోహన్ పటేల్ జాదవ్ ముకుంద రాథోడ్. నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 27 ఆగష్టు 2025

## భారీ వర్షాలకు పంట నష్టపరిహారం చెల్లించాలి

**మామడ సూర్య మేజర్ న్యూస్**

మామడ లో పంట నష్టపరిహారం చెల్లించాలి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం



చెల్లించాలని మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయాలని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు.

### వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని

## భర్తను కడతేర్చిన భార్య

**- కేసును చేదించిన సీఐ ఎస్ఐ లను అభినందించిన ఏ ఎస్పీ రాజేష్ మీనా**

**సోన్, ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్:**

ప్రియుడితో వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని భర్తను కడతేర్చిన సంఘటన ఈనెల 22వ తేదీన జరిగిందని, అట్టి కేసును సిఐ, ఎస్సై ఆధ్వర్యంలో చేదించారని మంగళవారం ఏఎస్పీ రాజేష్ మీనా ప్రెస్ మీట్ లో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని న్యూవెల్మల్




గ్రామానికి చెందిన తిరునగరి నాగలక్ష్మి, అదే గ్రామానికి చెందిన అంకం మహేష్ అనే వ్యక్తితో గత 15 సంవత్సరాల నుండి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుందని, అట్టి విషయం తన భర్త హరిచరణ్ కు తెలియడంతో భార్య భర్తల మధ్య ప్రతిరోజు గొడవలు పడేవారని, నాగలక్ష్మి భర్త హరిచరణ్ వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని, పథకం ప్రకారం ప్రియుడు మహేష్ తో కలిసి ఈనెల 22న గొంతుకు టవల్ తో చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపారని తెలిపారు. నాగలక్ష్మి కి కొడుకు కూతురు ఉన్నట్లు తెలిపారు. అట్టి నేరం తమపైకి రాకుండా ఉండడానికి, మృతుడు హరి చరణ్ కు ఫిట్స్ ఉండడంతో, బాత్రూములో ఫిట్స్ వచ్చి చనిపోయాడని చిత్రీకరించారని తెలిపారు. అట్టి కేసును చేదించిన సిఐ గోవర్ధన్ రెడ్డిని, ఎస్సై గోపిని, పోలీస్ సిబ్బందిని ఏ ఎస్ పి రాజేష్ మీనా అభినందించారు.

## మట్టి గణపతి తో మహా మేలు

**సారంగాపూర్,ఆగస్టు 27,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులు మట్టి గణపతులను రూపొందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత మాట్లాడుతూ మట్టి గణపతి మహా మేలు,అని మట్టి గణపతితో పర్యావరణానికి ఎలాంటి హాని



ఉండదని,ఆమె అన్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి గణపతిని పూజించాలని,ఆమె సూచించారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాలకు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ సమితి ఏర్పాటు

**సారంగాపూర్,ఆగస్టు 27,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జాం గ్రామంలో వినాయక హిందూ ఉత్సవ సమితి ని మంగళవారం రోజు ఏర్పాటు చేశారు.70 మంది యువకుల తో ఉత్సవ సమితి ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు వెల్లడించారు.అధ్యక్షులుగా కరిపే విలాస్,ఉపాధ్యక్షులుగా దాసరి ప్రశాంత్,ప్రధానకార్యదర్శి జంగం నవీన్,ప్రచార కార్యదర్శులుగా తిరుమలచారి,పొలాస మధుకర్,అల్లాడి నర్సయ్య తాంద్ర అవిందర్,సలహా సభ్యులుగా ధని గణేష్,వాసాలా నవీన్,సామల దిలీప్ దర్శనం లక్ష్మణ్,బొడ్డు లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు.

# దశాబ్దకాలంగా మట్టి గణపతి ప్రతిష్టిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువత

**- మట్టి గణపతి మహా మేలు అంటూ 2016 నుండి మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్న ఆలూర్ యువ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు**

**- మట్టి గణపతిని పూజిద్దాం పకృతిని కాపాడుకుందాం అనే నినాదాన్ని తూచా పాటిస్తున్న యూత్ సభ్యులు**

**సారంగాపూర్,ఆగస్టు 27,సూర్య మెజర్ న్యూస్**

మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన యువ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గత 10 సంవత్సరాలుగా మట్టి గణపతిని ప్రతిష్టిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.2016 నుండి ఇప్పటివరకు మట్టి గణపతిని ప్రతిష్టిస్తూ పకృతికి మేలు చేస్తున్నారు.అందరూ రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన ఎత్తైన గణనాధులను తీసుకొస్తూ ప్రతిష్టిస్తున్నప్పటికీ, వారందరికీ




భిన్నంగా ప్రకృతికి మేలు చేయాలని ఉద్దేశంతో మట్టితో గణనాధుని తీసుకొచ్చి పూజలు చేస్తున్నరు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి లతో పకృతి హాని జరుగుతుందని గ్రహించి మట్టి గణపతి ప్రతిష్ఠించడానికి మొగ్గు చూపుతున్నారు.యువ ఫ్రెండ్స్ యూత్ సభ్యులైన కొప్పుల రాకేష్, లోలం రాజు, దేశెట్టి అన్వేష్, దత్తు, శివ, మారపాక సతీష్, నాగర్నూర్ పోశెట్టి, రాకేష్, ఆనంద్, శ్యామ్, హరి కృష్ణ, నరేష్, హరీష్, నరేందర్, నాగరాజు, విగ్నేష్, పోశెట్టి, యోగేష్, వసంత్, గజేందర్, రంజిత్, నగేష్, సురేష్ లు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో జరిగే నష్టాలను చర్చించుకొని గత దశబ్ద కాలంగా మట్టి గణపతిని ప్రతిష్టించేందుకు మొగ్గు చూపుతున్నట్లుగా వెల్లడించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన గణపతులు నీటిలో నెలలపాటు కరగకుండా ఉంటాయని, దీంతో నీరు కాలుష్యం జరిగి మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతుందని, ఆ నీరు పంట చేలలో ఉపయోగిస్తే భూమి యొక్క సారం కూడా తగ్గిపోతుంది.అదే మట్టి గణపతి అయితే గంటల వ్యవధిలోనే కరిగిపోయి,పకృతికి ఎలాంటి నష్టం చేకూరదు.సాంప్రదాయ పద్ధతిలో మట్టి గణపతిని పూజించడం మే మేలు అని మట్టి గణపతిని ప్రతిష్టిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.



### విద్యార్థులు అభ్యసన

## ఫలితాలు సాధించాలి

**- వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి**

**సోన్, ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్:**

వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాధికారి రామా రావు తో కలిసి మంగళవారం మండలంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.అక్కడ ప్రాథమిక తరగతులలో జరుగుతున్న తొలిమెట్టు కార్యక్రమాలను




పరిశీలించారు. అభ్యసన ఫలితాల సంబంధిత ప్రశ్నలు విద్యార్థులను అడిగి, వారి ప్రగతిని తెలుసు కున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, పాఠశాలలో జరుగుతున్న విద్యా సంబంధిత కార్యక్రమాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత గూర్చి తెలుసుకున్నారు. విద్యార్థుల వివరాలు యూ డైస్ లో ఆన్లైన్ లో నమోదు చేయడం, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్ లు యూనిఫాంల వివరాలు ఆన్లైన్లో నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం సోన్ భవిత కేంద్రాన్ని సందర్శించి, కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న సహిత విద్య సేవలను గూర్చి ఐఆర్పి సంధ్యారాణి ని అడిగి తెలుసుకున్నారు. థెరపీ సేవలు, ఆయా గురించి వివరాలు అడిగారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడిపరీక్షల బోర్డు సహాయ కార్యదర్శి భానుమూర్తి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక మట్టి విగ్రహాల పంపిణీ

**శ్రీరాంపూర్ ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో, నస్పూర్ కాలనీలోని సేవా భవన్ లో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యన్. సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు, ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన వినాయక చవితిని ప్రజలందరూ ఆనందాల మధ్య జరుపుకోవాలని, తమ యొక్క సంప్రదాయాలను పాటిస్తూనే



పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అలాగే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని, అలాగే భావితరాలకు మంచి పర్యావరణం అందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీఎం వర్క్ షాప్ రవీందర్, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, సీనియర్ పిఓ పి కాంతారావు, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, ఎస్టేట్స్ అధికారి మహేష్, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్, సేవ సెక్రటరీ కొట్టి జ్యోతి, సేవా సభ్యురాలు జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోగలం

**-డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు**

**మందమర్రి, ఆగస్టు 26, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మందమర్రి



ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, అధికారులతో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేకే ఓసీపీ, కేకే 5 భూగర్భ గనిని సందర్శించారు. ముందుగా కేకే ఓసీ వ్యూ పాయింట్ నుండి పరిశీలించి, ఓసీ క్వారీలో పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు. తదనంతరం కేకే అనంతరం ఏరియాలోని కేకే%-%5 భూగర్భగని లోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, ఏరియా సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### వసతి గృహాల్లో మెరుగైన

## వసతులు ఉండాలి

**జైపూర్ ఆగస్టు 26 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు ఉండాలని జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల తో పాటు కేజీబీవీ ని ఎం పి ఓ శ్రీపతి బాపూరావుతో కలిసి ఆయన సందర్శించినట్లుగా తెలిపారు. భోజనశాలను, పంపు కోళాయిలను, తనిఖీ చేశామన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆహారం వండే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, కేజీబీవీ ఎస్ఓ ఫణిబాల, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

